# బీఆర్ఎస్‌కు అన్ని వర్గాల మద్దతు

- మరోసారి అధికారం మాదే..
- సీఎం కేసీఆర్‌తోనే గిరిజనులకు సంక్షేమ ఫలాలు
- వేంకటేశ్వరుడి ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా..
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం మద్దతు
- బీఆర్ఎస్ తరఫున నరేందర్ నామినేషన్ దాఖలు

కరీమాబాద్, నవంబర్ 8: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు అన్ని వర్గాల సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శంభునిపేటలో పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం బుధవారం బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ పార్టీలో గిరిజనులకు సముచిత స్థానం కల్పించామన్నారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. గిరిజనులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. సీఎం కేసీఆర్‌తోనే గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, మంత్రి కేటీఆర్ అండదండలతో తూర్పు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం బాండ్ పేపర్ రాసి తీర్మాన ప్రతిని ఎమ్మెల్యేకు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ, పట్టణ గిరిజన సంక్షేమ సేవా సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


గిర్మాజీపేట: పూజ చేసిన అనంతరం నన్నపునేనికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అర్చకుడు శ్రీనివాసాచార్యులు

### తెలంగాణ దేశంలోనే అగ్రగామి

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఇతర పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి నన్నపునేని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఎదురులేదన్నారు. తమ ప్రభుత్వంలోనే సామాన్యులకు సైతం మంచి అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే నన్నపునేని అన్నారు.

### వేంకటేశ్వరుడి ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా..

గిర్మాజీపేట: సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచానని, వేంకటేశ్వరుడి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానని నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం ఆయన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌తో కలిసి బట్టలబజార్‌లోని బాలానగర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ప్రధానార్చకుడు పరాశరం శ్రీనివాసాచార్యులు నామినేషన్ పత్రాలను స్వామివారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేసి నరేందర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పన, జ్యోతిష్యుడు సుమన్‌శర్మ, ఆలయ ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, బాగల్ కల్యాణ్, అర్చకులు శ్రీధరాచార్యులు, శేషాచార్యులు పాల్గొన్నారు.


గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

### నన్నపునేని నామినేషన్

వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌తో కలిసి రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు ఆయన రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పును కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానన్నారు. ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

### 10న అందరితో కలిసి నామినేషన్ వేస్తా..

వరంగల్: ఈ నెల 10వ తేదీన ప్రజలు, నాయకులతో కలిసి మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నామినేషన్ వేసిన తర్వాత ఆయన మీడియా పాయింట్ వద్ద శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణ వైపు పరుగులు తీస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో అభివృద్ధి అంటేనే వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్నట్లు తీర్చిదిద్దానని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్ల సహకారంతో తూర్పులో మరోసారి జయకేతనం ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.


కరీమాబాద్: 41వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పోశాల పద్మ, నాయకులు


గిర్మాజీపేట: ఇంటింటా ప్రచారం చేస్తున్న 25వ డివిజన్ బీఆర్ఎస్ నేత బస్వరాజు శ్రీమాన్


ఖిలావరంగల్: తూర్పుకోటలో ఇస్త్రీ చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్ దూకుడు

- ముమ్మర ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు
- ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన
- కారు గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థన

కరీమాబాద్, నవంబర్ 8: వరంగల్ తూర్పులో బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. ఈ మేరకు పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం 41వ డివిజన్‌లో కార్పొరేటర్ పోశాల పద్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ మరోసారి కారు గుర్తుకు ఓట్లు వేసి నన్నపునేని నరేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు పోశాల స్వామి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఈదుల రమేశ్, కొర్లపాటి రవీందర్ పాల్గొన్నారు.

### నన్నపునేని గెలుపు కోసం ప్రచారం..

గిర్మాజీపేట: బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోసం 25, 26, 28, 33వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు బాలిన సురేశ్, గందె కల్పనా నవీన్, ముష్కమల్ల అరుణా సుధాకర్, బీఆర్ఎస్ నేత బస్వరాజు శ్రీమాన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రభుత్వమైన బీఆర్ఎస్ వైపే ప్రజలంతా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొలిపాక శ్రీనాథ్, బాగల్ కల్యాణ్, జన్ను శ్యామ్, కూచన ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నరేందర్‌కు అధిక మెజార్టీ అందించాలి

ఖిలావరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తూర్పుకోటలో శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా పోచమ్మగుడి, బొడ్రాయికి పూజలు చేశారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 37వ డివిజన్ అధ్యక్షుడు విజయ్, ఇన్‌చార్జి బిల్లా రవి, గుడి చైర్మన్ వాసుదేవ్, బూత్ కన్వీనర్లు రాంబాబు, ఉమేశ్, శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్, మురళి, ధర్మరాజు, జెట్టి చందర్, సురేందర్, రమాదేవి, రమేశ్, ప్రభాకర్, రాజమల్లు, యాకూబ్, రవి, శ్రీను, సోమశేఖర్, అరుణ్, రాజన్, చరణ్, శ్వేత, విజయలక్ష్మి, వేణు, మధు పాల్గొన్నారు.


కేఎల్ మహేంద్రనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కవిత

### కాలనీల్లో ప్రచార హోరు..

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ: వరంగల్ 12వ డివిజన్ కేఎల్ మహేంద్రనగర్ కాలనీలో నన్నపునేనిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ కావటి కవితా రాజు యాదవ్, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా నన్నపునేనిని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే, బూర కనకయ్య, వీవర్స్ కాలనీలోని బంగారు మైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ ఆధ్వర్యంలో 19వ డివిజన్‌లోని గాంధీనగర్‌లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్ బొట్ల సదానందం, డివిజన్ అధ్యక్షుడు ఈటెల ఉమా మహేందర్, వేముల నాగరాజు, కల్లపల్లి రమేశ్, భూషిపాక రవి, దేవర ప్రసాద్, మర్రి చెందు, చింత ప్రభాకర్, రాజు, రాకేశ్, చింతకింది రాజు, ఒంటెల కరుణ, రాజీ, సైదులు, వినిత్, రాజశేఖర్, దేవమ్మ, పల్లకొండ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.


సహాయ వ్యయ పరిశీలకులతో సమీక్షిస్తున్న కలెక్టర్

## ఎన్నికల ఖర్చును పక్కాగా నమోదు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

ఖిలావరంగల్, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను పక్కగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులతో ఎన్నికల ఖర్చు నమోదు, ఓటర్ల నమోదు శాతం పెంచేందుకు స్వీప్ నిర్వహించే కార్యక్రమాలపై సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించి, వాటిని ఎన్నికల సంఘానికి కచ్చితంగా రోజువారీ నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా ఆర్వోలను సంప్రదిస్తూ ఎన్నికల వ్యయానికి సంబంధించి ఏఈవోలు సమావేశం నిర్వహించుకుంటూనే నామినేషన్‌కు ముందు, తర్వాత అభ్యర్థుల ఖర్చుల వివరాలను పొందుపర్చాలన్నారు. నియోజకవర్గాల వారీగా సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెక్ లిస్ట్‌కు సంబంధించి అభ్యర్థికి బ్యాంకు అకౌంట్, సంబంధించిన వివరాలను షాడో అబ్జర్వర్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఓటు శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, పుష్పలత భాగ్యలక్ష్మి, రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహమూర్తి, డీపీఆర్వో అయూబ్ అలీ, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, ఏఈవోలు బి.శ్రీనివాసరావు, మానస, నారాయణరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి జన్ను పరంజ్యోతి బహిష్కరణ

పోచమ్మమైదాన్, అక్టోబర్ 8: కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ 13వ డివిజన్‌కు చెందిన నాయకుడు జన్ను పరంజ్యోతిని బహిష్కరించారు. పరంజ్యోతి పార్టీ నాయకులతో అమర్యాదగా మాట్లాడడం, తన ఇష్టారాజ్యంగా ప్రవర్తించడం, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్నందున బహిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి పరంజ్యోతిని బహిష్కరించామని ఆమె పేర్కొన్నారు. కాగా, పరంజ్యోతి కాంగ్రెస్ తరఫున వర్ధన్నపేట అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నించారు. అయితే, వర్ధన్నపేట కాంగ్రెస్ టికెట్ మాజీ పోలీసు అధికారి కేఆర్ నాగరాజుకు అందించింది. ఈ నేపథ్యంలో అతడు నాగరాజు తరఫున ప్రచారం చేస్తుండగా, పరంజ్యోతిపై ఆరోపణలు రావడంతో బహిష్కరణకు గురయ్యాడు.